

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

DEBATES

OFFICIAL REPORT

Monday, 15th October, 1956

VOLUME XI—No. 13

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

Monday, the 15th October 1956

The House met in the Assembly Hall Kurnool at 12 Noon, Mr Speaker (The Hon Sri R Lakshminarasimham Dora) in the Chair

I QUESTIONS AND ANSWERS

STARRED QUESTIONS

Abolition of Higher Grade Training Schools

371

* 544-Q SRI M NAGI REDDI — Will the Hon the Chief Minister be pleased to state

(a) whether the Government have received any representations against abolishing the Higher Grade Training Schools in the State, and

(b) if so, the action taken thereon?

THE HON Dr B GOPALA REDDI —

(a) The answer is in the affirmative

(b) The Government consider that there is no need to revise the orders

SRI M NAGI REDDI — అనేకమంది ఉపాధ్యాయుల దగ్గరనుంచి మిగతా ప్రజల దగ్గరనుంచీ కూడ ఈ Higher Grade Training ఉంచాలని ప్రభుత్వానికి representations వస్తున్నప్పుడు దానిని revise చేయవలసినటువంటి అవసరం లేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు దానికి కారణములేమిటి?

THE HON Dr B GOPALA REDDI — ఈ విషయమును చాలా కాలమునుంచి ప్రభుత్వముఆలోచనచేస్తున్నారు ఇంతకుముందు Primary Training కూడ ఉండినది దానిని బహుశా 1938 లో abolish చేశారు ఉపాధ్యాయులు కనీసం School Final అయినా చదువుకొన్నవారైతే బాగుంటుందనే ఉద్దేశంతో ఈ Higher Grade Training కూడ తీసివేయవలెననే ఆలోచన అప్పటినుంచి ఉండినది కుప్పుస్వామి కమిటీవారు కూడ ఇదేవిధంగా సిఫార్సుచేశారు కనుక teachers కేవలం VIII Standard చదువుకొని training అయితే చాలదు కనీసం

School Final అయినా చదువుకొని training అయితే మంచిదనే ఉద్దేశంతో ఈ విధంగా చేయబడుతున్నది

SRI M NAGI REDDI — ఈ Higher Grade Training చదువుకొనే టటువంటివారు చాలామంది వెనుకబడిన జాతులకు సంబంధించినవారు అయి ఉంటారు వారు Secondary Grade Training చదువుకోడానికి అవకాశములేదు ఒకవేళ Higher Grade కు standard చాలా తక్కువ అనుకొనేటట్లయితే ఒక కమిటీనైనా వేసి ఆ standard పెంచడానికి ప్రయత్నించి ఈ Higher Grade Training పూర్తిక్రము అట్లనే ఉంచడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

THE HON Dr B GOPALA REDDI — ఈ విషయాన్ని కమిటీలో దీర్ఘంగా ఆలోచించారు తరువాత కేంద్రప్రభుత్వము యొక్క ఉద్దేశము కూడ teachers యొక్క standard ను ఎక్కువ చేయాలనే ఉన్నది కనుక 30 సంవత్సరములవరకు విద్య నేర్పవలసినటువంటి ఉపాధ్యాయులు సరియైనతాహత్తుతో, సరియైన చదువు చదివి training తీసుకొన్నవారైతే మంచిదిగాని కేవలం వెనుకబడిన జాతులవారి కొరకు అనుకోవడం న్యాయం కాదనుకొంటాను

SRI VAVILALA GOPALAKRISHNAYYA — నేను ముఖ్యమంత్రి గారి అభిప్రాయముతో ఏకీభవిస్తున్నాను అయితే ఈ సంవత్సరం Girls Schools లో ప్రత్యేక సౌకర్యాలు ఇస్తే బాగుంటుందని Director గారు కూడ అభిప్రాయ పడుతున్నారు దానిమీద final orders ఏమి ఇచ్చారు, తెనాలివాళ్లుకూడ represent చేశారు వారి విషయం ఏమైంది ?

THE HON Dr B GOPALA REDDI — తెనాలివాళ్ళకు చివరకు ఇచ్చాము అక్కడ Secondary Grade Training కు కావలసినటువంటి qualified people అంటే సరియైన మార్కులు వచ్చినవారు రాలేదు అందుచేత అక్కడ ఉండేటటువంటి teachers retrench అయిపోతారేమో అనే ఉద్దేశంతో, అక్కడ special గా Higher Grade sanction చేశాము అక్కడ తెనాలిలోను ఇక్కడ అనంతపురంలోమాత్రమే Higher Grade Training ఉన్నది తరువాత muslims కు కూడ ఒక Higher Grade Training ఉన్నది Agency ప్రాంతాలలో 1 2 Schools ఉన్నాయి మొత్తము 7 8 Higher Grade Schools ఉన్నాయి

SRI T GOPALA KRISHNAYYA GUPTA — అధ్యక్షా Grant Schools లో చాలా అవకతవకలు జరుగుతూఉంటాయి అటువంటిచోట్ల Higher Grade Training అయినటువంటి వారిని teachers గా పెట్టడము మంచిదేమో ఆ విషయం ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

15th October 1956]

THE HON Dr B GOPALA REDDI — Grant Schools లో అవకతవకలు జరుగుతూఉంటే School Final చదువు training అయి జవాబు దారి గల teachers ను వేస్తే ఈ అవకతవకలు తగ్గుతాయిగాని, VIII Standard చదివిన training అయినవారిని వేస్తే సరిపోదు అందువల్ల మొదట teachers యొక్క standard improve చేయవలెనని ఉంచిదనుకొంటాను

Area Committees under the Madras Hindu Religious and Charitable Endowments Act, 1951

372

* 611 Q- SRI VAVILALA GOPALAKRISHNAYYA
SRI P GOPALU REDDI — Will the Hon the Minister for Revenue be pleased to state

(a) whether the Government have reconstituted the Area Committees under Section 13 (1) of the Madras Hindu Religious and Charitable Endowments Act, 1951,

(b) if so, who are the members of the respective Committees, and

(c) what is the principle followed in selecting the members?

THE HON SRI K VENKATA RAO —

(a) Yes Area Committees have been constituted under Section 12 (1) of the Hindu Religious and Charitable Endowments Act for West Godavari, East Godavari, Krishna, Guntur, Nellore Anantapur and Kurnool Divisions Proposals for the constitution of Area Committees for the remaining two divisions, Viz, Ongole and Vizia nagarom are under the consideration of the Government

(b) A statement * showing the names of the members of the Area Committees so far constituted is placed on the table of the House

(c) Persons of repute possessing zeal enthusiasm and a religious bent of mind who are not disqualified under the provisions of the Hindu Religious and Charitable Endowments Act are selected to serve on the Area Committees

(a) Hindu Religious Endowments Act లో 12 (1) Section క్రింద పశ్చిమగోదావరి తూర్పుగోదావరి క్రిష్ణా గుంటూరు, నెల్లూరు అనంతపురము కర్నూలు Divisions కు Area Committees ఏర్పచబడినాయి మిగిలిన ఒంగోలు,

---

* Vide appendix I at pase 53 infra

విజయనగరం Area Committees కు కూడ మెంబర్లను ఏర్పాటు చేసేటటువంటి విషయం ప్రభుత్వంవారియొక్క ఆలోచనలో ఉన్నది

(b) ఆయా మెంబర్లయొక్క పేర్లు areas గురించి సంజాషీ బల్లమీద పెట్టబడింది

(c) దైవభక్తిగలిగినవారిని మతముమీద నమ్మకంఉండేటటువంటివారిని Religion Endowments Act క్రింద ఏవిధమైనటువంటి disqualifications కు లోబడనటువంటివారిని ఈ కమిటీలో మెంబర్లుగా ఏర్పాటుచేయడమైనది

SRI VAVILALA GOPALAKRISHNAYYA —దేవుడుమీదవిశ్వాసం ఉండాలన్నారు దేవునిడబ్బు మ్రింగకుండా దుర్వినియోగంచేయకుండ ఉండడం కూడ ఒక qualification గా ఉండాలనేది ఆలోచిస్తారా ?

THE HON SRI K VENKATA RAO — తప్పుపనిచేయడం ఎప్పటికి కూడ qualification కాదు

SRI PILLALAMARRI VENKATESWARLU — దేవునిమీద నమ్మకం ఉన్నటువంటివారినే వేస్తామనిచెప్పారు రాజమండ్రి కమిటీలో శాసనసభ మాజీసభ్యులు K లింగరాజు అనేవారున్నారు ఆయనకు దేవునిమీద భక్తిఉన్నదని వ్రాతమూలకంగా ఏమైనా వ్రాసిచ్చాడా ?

THE HON SRI K VENKATA RAO — K లింగరాజుగారికి పరిపూర్ణమైనటువంటి దైవభక్తిఉన్నది వారు వ్రాసివ్వవలసిన అవసరంలేదు అది వారిజీవితంలో ప్రస్ఫుటంగా కన్పిస్తూనేయున్నది

SRI PILLALAMARRI VENKATESWARLU —మిగిలినవాళ్లందరికి దైవభక్తిఉన్నదని మీకు నమ్మకం ఉన్నదా ?

THE HON SRI K VENKATA RAO — గవర్నమెంటుకు నమ్మకం ఉన్నది

SRI B SANKARAIAH — ఇదివరకు ఆసెంబ్లీతరపున సభ్యులను నియమించినపుడు దేవునిమీద భక్తిఅనేది అవసరంలేదని, దానిని సక్రమంగా పరిపాలిస్తే చాలునని ఒక సాంప్రదాయం నియమించినారు కాని ఇప్పుడు మళ్లీ ఆ principle నే ఎందుకు adopt చేస్తున్నారు ?

Mr SPEAKER —Constitution permits denominational representation and guarantee for the rights of people

15th October 1956]

SRI B SANKARAIAH — ఇప్పుడు అసెంబ్లీతరఫున నియమించారు

Mr SPEAKER — That is left to the discretion of the Government

THE HON SRI K VENKATA RAO — దేవునిమీద నమ్మకంలేని వాళ్లను బాధపెట్టడమెందుకు అంటున్నాను

SRI S BRAHMAYYA —ఈకమిటీలలో సభ్యులను ఏవిధంగా వేశారు ? ఎవరైనా మమ్ములను ఈ కమిటీలో సభ్యులుగా వేయమని applications పెట్టుకొంటే అటువంటివారినివేశారా ? లేక ఏవిధంగా ఆలోచించి సభ్యులనువేశారు?

THE HON SRI K VENKATA RAO — గవర్నమెంటువారికి Religious Endowment Board వ్యవహారంచేయడానికి ఒక కమీషనరు డిప్యూటీ కమీషనర్సు ఇంకా చాలామంది ఉద్యోగస్తులున్నారు వారు చేసినటువంటి సిఫార్సులను ఆలోచించి అందులో కొంతమందిని ఏర్పాటుచేశారు

SRI S BRAHMAYYA —Religious Endowment Board Commissioner యొక్క సిఫార్సులను ఏమీ పాటించలేదని అందులో పశ్చిమగోదావరకి సంబంధించినంతవరకు ఆయన సూచించిన పేర్లు ఒకటికూడ వేయలేదని మంత్రిగారికి తెలుసునా ?

THE HON SRI K VENKATA RAO — అటువంటిదేమీ తెలియదు

SRI P NARASIMHAPPARAO — ఇప్పుడు భక్తులను వేస్తున్నామని మంత్రిగారు చెప్పుతున్నారు భక్తులయొక్క list ఏదైనా గవర్నమెంటుకు ఉన్నదా ?

THE HON SRI K VENKATA RAO — మాలెఖ్కలో కమ్యూనిస్టులుతప్ప భారతదేశములో పుట్టిన ప్రతివ్యక్తి భక్తుడే

SRI M NAGI REDDI — దైవభక్తులనేది కాకుండా, ముఖ్యంగా administration కొరకు ఈ కమిటీలు ఉంటాయి మనకు ఒక శాస్త్రముకూడ ఉన్నది చేసినపాపము గోచిలోపెట్టుకొని కాశికిపోయిన ముక్తిలేదని' కనుక ఎన్నిపాపములు చేసినా ఫరవాలేదు దైవభక్తులుగా ఉంటే చాలుననేదానికంటె సక్రమంగా administration జరిగేందుకు తగినవారిని వేస్తే బాగుంటుంది ఆవిధంగా దీనిని పునరాలోచిస్తారా?

THE HON SRI K VENKATA RAO —ఇదిఒక ఎన్నిక కాదు ఎన్నికైతే, ఎవరైనా నిలుచోవచ్చు ప్రజలు ఎవరికి వోట్లుఇస్తే వారు ఎన్నికౌతారు

ఈ కమిటీలలో ఒక్కొక్కదాంట్లో 5, 6 మంది ఉంటారు వారిని వేసేటప్పుడు సాధారణముగా దేవాలయానికి వెళ్ళి చూసేవారుగా ఉండేవారిని ఏర్పాటు చేస్తారేగాని ఏదో రోడ్డువెంబడి వెళ్లుతూ నేనూ గ్రామంలో వున్నఇస్తున్నాను అనే టటువంటివారిని దినిలో సభ్యులుగా వేయడం న్యాయంకాదు

SRI B SANKARAIAH —ఇప్పుడు ఒక్కొక్క కమిటీలో కనీసం ఇంత మంది సభ్యులు ఉండాలనేది ఉన్నదా? ఎందుకంటె కొన్ని కమిటీలలో అయిదు మంది ఉన్నారు కొన్నిచోట్ల నలుగురు ఉన్నారు వీరు ఇంత period ఉండవలె ననేది ఏమైనా నిశ్చయించారా

THE HON SRI K VENKATA RAO —వీరికి కాలవ్యవధి మూడు సంవత్సరాలు తరువాత ఒక్కొక్క స్థానికంగా ఉండే అవసరాలనుబట్టి సభ్యులను నియమించడమైనది

SRI VAVILALA GOPALAKRISHNAYYA — ఈ కమిటీలను వేసేది దేవునికి అర్చన చేయటానికా లేక దేవునిసొమ్ము సక్రమంగా administer చేయడానికా దేనికొరకో చెబుతారా?

THE HON SRI K VENKATA RAO —దేవుని యొక్క సొమ్ము ఖర్చుపెట్టి, administration సరిగా నడపడమే యీ కమిటీల యొక్క ప్రధానోద్దేశ్యము దైవముమీద భక్తి ఉన్నవారే అపని ఎక్కువ devotion తో చేస్తారని నా నమ్మకము

Weavers' Co operative Societies in Podaturpet area

373

* 679 Q SRI S RANGANATHA MUDALIAR —Will the Hon the Minister for Planning and Industries be pleased to state

(a) whether the claims under Rebate Scheme of the Weavers' Co operative Societies in Podaturpet area, Tiruttani Taluk of Chittoor District, from July 1954 have been sanctioned,

(b) if not, what are the reasons,

(c) was there any representation by the Weavers Co operative Societies of Podaturpet area regarding the delay in the sanction of the rebate claims,

(d) if so, what is the action taken by the Government on that representation,

(e) whether the Government are aware that 13 Weavers co operative societies in Podaturpet area in Chittoor District are not working for the past one year, and

15th October 1956]

(f) what is the action taken by the Department to revive these societies?

THE HON SRI K VENKATA RAO —

(a) & (b) 39 claims of 5 weavers co operative societies in the Podaturpet area Tiruttani taluk Chittoor District covering a sum of Rs 13 683 5 0 were sanctioned upto 31-3 1956 94 claims of 13 weavers' co-operative societies have been with held pending further scrutiny as the societies were suspected to have indulged in various malpractices, including manipulation of accounts and abuse of powers vested in them as co operative bodies

(c) Yes, Sir

(d) The representation received by the Government was forwarded to the Registrar of Co operative Societies for necessary action but the claims could not be sanctioned for the reasons mentioned against clauses (a) and (b)

(e) Yes Sir

(f) The question of reviving production in the societies will be taken up after the results of enquiry under section 38 of the Madras Co-opertive Societies Act, 1932 into the affairs of the societies now in progress are known and the further action to be taken against the office bearers of the societies for alleged manipulation of accounts etc is decided

(a) & (b) చిత్తూరుజిల్లా తిరుత్తని తాలూకా ప్రొద్దుటూరుపేట సరియాలో అయిదు సంఘాలనుండి 39 దరఖాస్తులు రావడముతో 31 3-55 తేదీ వరకు రూ 13 683-5-0 యివ్వబడ్డది 13 Weavers Co operative Societies నుంచి యింతవరకు 94 దరఖాస్తులు వచ్చినసందర్భములో యివ్వటానికి వీలు లేకపోయింది దానికి కారణము ఏమిటంటే ఆ యా చెప్పబడిన సొసైటీలు అన్నీ కూడ సక్రమమైన మార్గాలలో కాకుండా తమయొక్క accounts తప్పుళ్లతో వ్రాయడమువల్ల, తమయొక్క హక్కులను దుర్వినియోగము చేయడమువల్ల వారికి యీసొమ్ము యివ్వటానికి వీలులేకపోయింది

(c) అవునండి

(d) ప్రభుత్వానికి వచ్చిన మహజరు Registrar of Co operative Societies గారికి పంపించాము విచారణ జరుపబడుతున్నది

(e) and (f) ఈ సొసైటీలలో జరుగుతున్న అక్రమాలను సరిదిద్దటానికి అవి మరల సక్రమ మార్గములో పెట్టటానికి Co-operative Societies Act

యొక్క 38 వ సెక్షను ప్రకారము జరగవలసిన విచారణ పూర్తిఅయిన తరువాత యీ వ్యవహారము ఆలోచించబడుతుంది

Improvement of Hill Tribes

374

* 505 Q SRI P VENKATASUBBAYYA —Will the Hon the Minister for Electricity and social Welfare be pleased to state

The steps taken by the Government to improve the conditions of the Hill Tribes like the Chenchus of Nallamalai and Koyas and Reddiars of the Agency tracts during the year 1954 55 ?

THE HON Dr B GOPALA REDDI —The following schemes have been undertaken for the benefit of Koyas and Chenchus —

(i) Distribution of bulls and payment of loans to Koyas in East Godavari District

(ii) Ameliorative measures for the welfare of Chenchus

(a) Scheme for Education

(b) Scheme for supply of drinking water

(c) Scheme for public health

(d) Scheme for economic Welfare

A list * of schemes undertaken in the Agency during 1954 55 for the benefit of the Scheduled Tribes is placed on the Table of the House

SRI VAVILALA GOPALAKRISHNAYYA — అధ్యక్షా మలయప్పన్ కమిటీవారు యీ Hill Tribes విషయములో ఒక రిపోర్టును తయారుచేశారు అందులో వారి అభివృద్ధికొరకు శబరినదిమీద ఒక ప్రాజెక్టు కట్టాలని శిఫార్సుల విషయాలతో వ్రాశారు ఈ Tribal people ను ఉద్ధరించటానికి, వారి యొక్క amelioration కొరకు ఆవిధ గా వ్రాశారు కాబట్టి ఆ విషయము ఏమైనా ప్రభుత్వము ఆలోచించారా ? మలయప్పన్ కమిటీ రిపోర్టును ఎంతవరకు అనులుజరిపారో చెబుతారా ?

THE HON Dr B GOPALA REDDI — శబరిన మీద ప్రాజెక్టును కట్టడమంటే అది కొన్ని కోట్ల రూపాయిలతో అయ్యేదికాని ఊరికినే కాదు ఆ రిపోర్టు కేవలము ఈ Hill Tribes యొక్క Welfare గాని ప్రాజెక్టు అనేది చాలా పెద్ద స్కీము అది అంతా Irrigation Schemes క్రిందకు వస్తుందిగాని యీ tribes యొక్క welfare క్రిందకురాదు అంతేకాని Hill Tribes యొక్క అభివృద్ధికొరకు శబరినదిమీద ప్రాజెక్టు కట్టేవిషయము ఆలోచించారా, ఎంతవరకు

* Vide appendix II printed at page 54 infra

చేశారు అని అడగడము అంత ఉచితముకాదు ప్రాజెక్టు విషయము మలయప్పన్ రిపోర్టులో వ్రాయనుంటే వ్రాసియుండవచ్చు ఆ ప్రాజెక్టువిషయము వచ్చినప్పుడు దానిని గురించి ఆలోచించవచ్చు ఆ ప్రాంతములో వారు ఎంతైనా పన్నులు కూడా యిస్తామని అంటున్నారు తరువాత మలయప్పన్ కమిటీ రిపోర్టు విషయముకూడ ఆలోచించ బడుతున్నది

SRI PILLALAMARRI VENKATESWARLU — మలయప్పన్ కమిటీ రిపోర్టులో Hill Tribes యొక్క అభివృద్ధినిగురించి వ్రాస్తూ Estates Abolition Act ను అక్కడజరిగే యీ ముఠాదారీపద్ధతులు అరికట్టి పజేయటానికి వర్తింపజేయాలని లేపోతే వారి దోపిడీలు ఆగవుఅని ఖచ్చితముగా వ్రాశారు ఆ రిపోర్టులోని సూచనలన్నీ అమలుజరపటానికి ప్రభుత్వానికి ఏమాత్రముకూడ ఖర్చు ఉండదుగనుక దానిని వెంటనే అమలుజరుపటానికి ఆలోచిస్తారా ?

THE HON Dr B GOPALA REDDI — ఈ ముఠాదారీపద్ధతి రద్దు చెయ్యాలని మద్రాసుప్రభుత్వములో ఉన్నప్పుడు అంటే ఈ Tribal Welfare అంతా నా చార్జీలో అప్పుడు ఉన్నదిగనుక ఆ విషయమునుగురించి ఆలోచిస్తూవచ్చాము అప్పుడు ఈ విషయమునుగురించి కలెక్టర్లకుకూడ వ్రాశాము Estates abolish అయిపోయినతరువాత యీ ముఠాదారీపద్ధతిఅంతా అంతర్ధానము అయిపోకున్నదని గూడ చెబుతున్నారు కాబట్టి యీ పద్ధతి యింకాఏదైనా ఉంటూంటే Board of Revenue తో consult చేసి దాన్నిపూర్తిగా అంతరింపజేయటానికి తగిన చర్య తీసుకొనువిషయం ఆలోచించి చేస్తాము

SRI M NAGI REDDI — ఏజన్సీ ప్రాంతాలలో ప్రభుత్వోద్యోగులు కోయలచేత చెంచులచేత వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు- అంటే వాళ్లసామగ్రి అంతా మోయించుకొంటూ వాళ్లచేత పాలు పెరుగు కోడిగుడ్లు వగైరాలు సప్లయిచేయించుకొంటున్నారు ఇలాంటి వెట్టిచాకిరి అంతా విపరీతముగాఉన్నది కాబట్టి ఇలాంటిచాకిరి ఆపుజేయటానికి ప్రభుత్వము ఏమైనా చర్యలు తీసుకున్నదా ?

THE HON Dr B GOPALA REDDI — ఆవిధముగా Hill Tribes చేత వెట్టిచాకిరీయి చేయించకూడదని ప్రభుత్వము తాఖీదులు పంపడముఅయింది ఒకవేళ ఏదైనాపనులు వాళ్ళచేయించుకొంటే వాటికి తగినట్లుగా pay చేయాలని ఆదేశించాము గౌరవసభ్యులు Hill Tribes యొక్క upliftment కొరకు తీసుకునేచర్యలనీ అడిగారు వీటికి జవాబు యిక్కడ సభాకారిఎదుట Table మీద పెట్టబడింది ఆవిషయములో ప్రభుత్వము తగినచర్యలన్నీ తీసుకున్నది

Compensation to District Boards under the Motor Vehicles Taxation Act

375

*843 Q SRI V VISWESWARA RAO —(put by Sri B Sankariah) Will the Hon the Minister for Co operation and Commercial Taxes be pleased to state

(a) the amount that is being paid to the various District Boards as compensation under the Motor Vehicles Taxation Act,

(b) when that compensation was fixed,

(c) whether rhe Government propose to increase the compensation, and

(d) if not, why not ?

THE HON SRI D SANJIVAYYA —

The answer *is laid on the table of the House

SRI N P CHENGALRAYA NAIDU — అధ్యక్షా ఇప్పటికి కొన్ని సంవత్సరాలుగా జిల్లాబోర్డులకు వస్తున్న ఆదాయమునుబట్టి ఏదో కొద్దిగా నిర్ణయించారు ఇప్పుడు బస్సులు ఎక్కువైనాయి జిల్లాబోర్డులకు ఆదాయముకూడ ఎక్కువగానే వస్తున్నది అందువల్ల రహదార్లుఅన్నీ repair చేయడముకూడ కష్టముగా ఉన్నది కాబట్టి యిదివరకు నిర్ణయించిన దామాషాకన్న యిప్పుడు అధికముగా వరుంబడికూడ వస్తున్నది గనుక, యీ దామాషాను ఎక్కువగా పెంచి బోర్డులను ఎక్కువగా శక్తివంతముగా చేయటానికి ఎందుకు ప్రయత్నించకూడదు ?

THE HON SRI D SANJIVAYYA — జిల్లాబోర్డుల రోడ్లు కొన్ని Highways కు సంబంధించినంతవరకు ప్రభుత్వము తీసుకోబోతున్నది అందువల్ల దీని ఆవశ్యకత ఉండదేమోనని అనుకుంటున్నాను

SRI VAVILALA GOPALAKRISHNAYYA — జిల్లాబోర్డుల క్రింద ఉన్న Highways Roads ప్రభుత్వము తీసుకోబోతున్నట్లు చెబుతున్నారు అయితే యిక High ways వారి రోడ్లు ఎవరు తీసుకోబోతారో అర్థము కావటములేదు ఎందుకంటే జిల్లాబోర్డులలోని High ways Roads ప్రభుత్వము తీసుకోవడముతో యిక జిల్లాబోర్డుల జవాబుదారీ పోతుందన్నమాట అవి యికమీదట ఎట్లా నిర్వహించబోతారో చెబుతారా? ఆ రోడ్లును repair చేయిస్తారా ?

THE HON SRI D SANJIVAYYA — ఆరోడ్లు బాగుచేస్తున్న సంగతి 1-10-1953 నుంచి చూస్తే, యీప్రశ్న ఉదయించదు అయినప్పటికినీ State

---

* vide appendix III printed at page 57 infra

High ways National High ways అన్నీకూడ ఉన్నవి కొన్ని State High ways లో ఉన్నవి కొన్ని National High ways కు పోతున్నవి

SRI PILLALAMARRI VENKATESWARLU — Compensation fix చేసేటప్పుడు ఏ basis మీద అది ప్రభుత్వము నిర్ణయిస్తున్నది?

THE HON Dr B GOPALA REDDI — Compensation ను fix చేయడమనేది బహుశ 1931లో జరిగిందనుకుంటాను అదికూడ Preceeding years లో వచ్చిన income యొక్క average మీద నిర్ణయించారనుకుంటాను

SRI PILLALAMARRI VENKATESWARLU — ఇప్పుడు income ఎక్కువగా వస్తున్నదిగదా అందువల్ల ఆ basis మీద అయినాసరే compensation హెచ్చు చేయాలనేది ప్రభుత్వము గుర్తిస్తుందా ?

THE HON Dr B GOPALA REDDI — పూర్వము ఏదో Compensation యింత అని నిర్ణయించి యిచ్చారు అది యిప్పటికి 25 సంవత్సరాలుగా యివ్వడము జరిగింది అసలు న్యాయముగా 3 4 సంవత్సరాలు యిచ్చినతరువాత యివ్వనక్కరలేదు (laughter) అయినాగూడ యిస్తూనేఉన్నారు ఇప్పటికీ అదే continue చేస్తూవచ్చారు పైగా మొన్ననే యికమీదట మునిసిపాలిటీలకు compensation యివ్వనక్కరలేదని resolution కూడ pass చేశారుగదా ! కాబట్టి District Board Finances విషయములో ఏమిచేయాలి ? దానికి గ్రాంట్సు ఏమి యివ్వాలి ? లేక యింకా ఏమైనా ఎక్కువగా యివ్వాలా ? అని అడిగితే అడగవచ్చును కాబట్టి యీ compensation యీనాడు వస్తున్న ఆదాయమును బట్టి fix చేస్తే బాగాఉంటుందని చెప్పడము ఏమంత ఉచితముగాలేదు

SRI N P CHENGALRAYA NAIDU — అధ్యక్షా మునిసిపాలిటీల విషయము వేరు మునిసిపాలిటీలలో బండ్ల వత్తిడి అంతగాలేదు కాని జిల్లాబోర్డుల రోడ్లకు Highways రోడ్లకు, National Highways రోడ్లకు ఎంత వత్తిడి ఉన్నదో దానికంటె జిల్లాబోర్డు రోడ్లకు అధికముగానే ఉన్నది ఉదాహరణకు మా చిత్తూరు జిల్లాలో సుమారు 700 మైళ్ళు National Highways Roads Highways Roads 1500 మైళ్ళు జిల్లాబోర్డులో ఉన్నవి ఈ 1500 మైళ్ళ రోడ్లమీదను బస్సులు అధికముగానే నడుచుచున్నవి ఎట్లాగయినా National Highways, Highways Roads కంటె మాత్రము అధికంగానే ఉన్నవి

Mr SPEAKER — The Hon Member is making a speech but not putting a question

SRI N P CHENGALRAYA NAIDU — Speech కాదండి అందువల్ల అప్పటికీ, యిప్పటికీ ఎంతో భేదము ఉన్నప్పటికినీ జిల్లా బోర్డులకు డబ్బు

హెచ్చుగా యివ్వడములేదు అందుకనే నా ప్రభుత్వం యీ జిల్లా బోర్డులను రద్దు చేయటానికి చూస్తున్నది ?

THE HON Dr B GOPALA REDDI — ఇది చాలా విపులమైన విశాలమైన ప్రశ్నగా ఉన్నది దీని విషయములో రద్దు చేయడము తరువాత finances augment చేయడము యివి అన్నీ కూడ చాలా పెద్ద విషయాలు ఇవి చాలా దీర్ఘంగా ఆలోచించవలసి యున్నది

Mr SPEAKER — The Hon Member wants to know whether the Government intends to abolish the District Boards

SRI PILLALAMARRI VENKATESWARLU —Preceeding three years యొక్క average income మీద compensation fix చేశ మని అంటు న్నారు ఇప్పుడు Motors vehicles రోడ్లమీద ప్రయాణముచేసేటప్పుడు ఆ రోడ్లు రిపేరుచేయటానికే ఆ compensation ఉద్దేశించబడింది దానిని ఆధారముగా తీసు కుని యీ compensation అనేది అమలులోనికిపెట్టారు అలాంటప్పుడు Motor vehicles ఎక్కువైనప్పుడు రోడ్లు ఎక్కువగా రిపేరు కోరుతూవుంటవి కాబట్టి income ఎక్కువైనప్పుడు compensation grant యింకొకరూపములో యిస్తు న్నారో అది ఎంతయిస్తున్నారో అది ఏవిధంగాఉన్నదో మనకందరికి తెలుసు కాబట్టి దానికోసము ఒక amount allot చేస్తున్నప్పుడు యిప్పుడు traffic కూడ ఎక్కువ అయిందిగనుక యీ amount increase చేయటానికి ప్రభుత్వము ఎందుకు ఆలోచించకూడదు ?

THE HON Dr B GOPALA REDDI — అసలు tolls ఉండడము న్యాయము కాదని ఒకసిద్ధాంతముఉన్నది అవి ఉండడము బాగాలేదని అన్నారు ఇప్పుడు ఎక్కడో మైసూరులో యింకా ఉన్నవని అంటున్నారు కాని మనకు యీనాడువచ్చిన civilization ను బట్టి fast vehicles వచ్చినప్పుడు ప్రతి పంచా యితీలోనూ ప్రతి మునిసిపాలిటీలోనూ యీ tolls అనేవి ఉండకూడదనే ఉద్దే శ్యమువచ్చినప్పుడు ఆనాడు మునుస్వామినాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్న ప్పుడు ఈ tolls అన్నీ abolish చేయటానికి నిర్ణయించివేశారు కాబట్టి యిప్పుడు ప్రభుత్వానికి వస్తున్నది కాబట్టి మునిసిపాలిటీలకు పంచాయితీలకు పోయిన income భర్తీచేయటానికి యీ motor vehicles ద్వారా income రాబట్టడము ఏర్పడింది కాని ఆనాడు వారికి యిస్తున్నటువంటి compensation కు తగినంత ఆదాయము రాదు యిప్పుడు అయినాకూడ వారికి full గానే యిస్తున్నాము ఈ vehicles కు ఆ ఆదాయమునకు ఎలాంటిసంబంధములేకుండా వారికి ఆ compensation 3 సంవ త్సరాలకు యిచ్చారు

SRI VAVILALA GOPALAKRISHNAYYA —ఈ compensation amount కొంత allot చేసి Road Fund అనే పేరుతో ప్రత్యేకంగా ఉంచి ఆరోడ్లను బాగుచేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తారా ? అంటే ఇతర రాష్ట్రాలలో ఆవిధంగా చేస్తున్నారు గనుక యిక్కడకూడ ఆవిధంగా చేస్తారా ?

THE HON Dr B GOPALA REDDI —అట్లాఅయితే యీ మొత్తము చాలనే చాలదు అది general revenues లోకి పోతుంది ఈరోడ్లను ఏమిచేయాలి అనే విషయమును వేరే independent గ ఆలోచించుకోవాలేగాని ఈమొత్తమును ఒకసారి ear mark చేసిన తరువాత ఆసమస్య పరిష్కారముకాదు

SRI P NARASIMHAPPARAO — ఈ రోడ్లను Highways కు వప్పగించినతరువాత జిల్లాబోర్డు రోడ్లు అతిగతిలేకుండాఉన్నవి ఇంకా ఉన్నవికూడా వప్పచెపితే ఏగతికితెస్తారో జిల్లాబోర్డులకు వేరే ఒక ఇంజనీరింగు డిపార్టుమెంటు వేస్తే రోడ్లు బాగుపడతవి ఆవిషయము ప్రభుత్వము ఆలోచిస్తారా ?

THE HON Dr B GOPALA REDDI — ఇది డిపార్టుమెంటు వల్ల కాదు డబ్బులేక చెడిపోతున్న వేగాని Highways కు ఇచ్చినతరువాత చెడిపోయినవి అనేమాటకాదు అర్థికపరిస్థితి బాగులేక డబ్బుఇవ్వలేకపోతున్నాము రోడ్లు చెడిపోయినమాట నిజమే

SRI B SANKARAIAH —Old basis మీద నిర్మించినందువల్ల నెల్లూరుకు 54 000 కొన్ని జిల్లాలకు లక్ష ౬9 వేలు లక్ష 59 వేలు ఇస్తున్నారు దీనిని సరిచేసి న్యాయము కలుగచేస్తారా ?

THE HON Dr B GOPALA REDDI — Compensation లేకుండా ఇంకోరూపముగా grant ఇవ్వడం మంచిదేమోనని నేను అనుకుంటున్నాను మన గవర్నమెంటుకు ౨౬ సంవత్సరాలక్రితము ఉండే Traffic ను బట్టి వారికి వస్తున్న ఆదాయాన్నిబట్టి ఇవ్వడం న్యాయంకాదు వారి అవసరాలనుబట్టి ఇంకొక basis మీదగాని ఇవ్వవలెను కాబట్టి ఈ విషయములో చేసేది ఏమీలేదు

Audit of District Boards

376

* 667 Q SRI VAVILALA GOPALAKRISHNAYYA —Will the Hon the Minister for Local Administration and prohibition be pleased to state

(a) (i) whether it is a fact that ' 1207 paid vouchers for amount aggregate Rs 3 65 877-7 0 were not made available for audit in eight District Boards, and payees, acknowledgements or Treasury chalans

were not produced for payment amounting to Rs 1,31,368 7 0 ' in the year 1952 53, and that 333 paid vouchers for amount aggregating Rs 1 10 472/ were not made available for audit in ten District Boards, and payees' acknowledgements or Treasury chalans were not produced for payments amounting Rs 1 44 662/- in the year 1953 54,

(b) if so, which are those District Boards and what are the amounts relating to each District Board, and

(c) what action was taken against the persons responsible?

THE HON SRI A B NAGESWARA RAO —

(a) & (b) —The answer is in the affirmative A statement showing the vouchers and acknowledgements wanting for 1952 53 and 1953 54 is placed on the table of the house

(c) It is for the Examiner of Local Fund Accounts, being the auditor of accounts of receipts and expenditure of the District Boards, to take necessary action under surcharge rules against the persons responsible on account of whose negligence, deficiency, loss or inadmissible expenditure is incurred by District Boards

SRI VAVILALA GOPALAKRISHNAYYA —దానిలోడబ్బు కాజేసినట్లు Administration report లో ఉన్నది Vouchers అగుపడుట లేదన్నారు 52 53, 54 సుమారు మూడు సంవత్సరాలు అయినది ఇంతవరకు ఎవరిమీద ఏమిచర్య తీసుకున్నారు

THE HON SRI A B NAGESWARA RAO— 1952–53 తాలూకు 1207 Vouchers కు 395కు సమాధానము రావలసి ఉన్నది తక్కిన వాటికి సమాధానము వచ్చినది Want of acknowledgements 1,31 007కు 98 000పై దానికి సమాధానము చెప్పినాను ఇంకా 42 667-4-3కి మాత్రము సమాధానము రావలసి ఉన్నది 53, 54లో 333 Vouchers లో 213 కు సమాధానము రావలసి ఉన్నది Acknowledgements కు 1,44,662-4-0, 160000 సమాధానము రావలసి ఉన్నది That is the latest information before me Auditors, surcharge చేసిన తరువాత వారిమీద చర్య తీసుకుంటాము

SRI M NAGI REDDI — మంత్రిగారు అంకెలసమాధానం చెప్పేరు 1952 నుండి మూడు సంవత్సరాలు అయింది దానికికూడా limitation ఏమైనా ఉంటుందేమో ఇంతవరకుఎందుకు చర్య తీసుకోలేదు పుష్కరాలు గడిచిపోతూ ఉంది వెంటనే ప్రభుత్వం చర్య తీసుకొంటారా?

15th October 1956]

THE HON SRI A B NAGESWARA RAO — Limitation question లేనేలేదు Surcharge ఎప్పుడు పడితే అప్పుడే చెయ్యవచ్చును చేస్తూ ఉన్నారు inadmissible వాటికి అన్నింటికి తక్కినవానిమీద చర్య తీసుకొనబడుతూఉంది

SRI N P CHENGALRAYA NAIDU — ఈమొత్తము Special Officers కు సంబంధించినదిగాని జిల్లాబోర్డు అధ్యక్షులకు సంబంధించినది కాదు ప్రెసిడెంటులకు సంబంధించి 300-00 మాత్రము తక్కినవి Special Officers కు సంబంధించినవి వారివద్ద surcharge వసూలు చేసేదానికి వీలు ఉన్నదా? ఈ విషయం మంత్రిగారికి తెలుసునా?

THE HON SRI A B NAGESWARA RAO — 1952-53 లో ప్రెసిడెంట్లుకూడా ఉన్నారన్న విషయం చెంగలరాయ నాయుడుగారు జ్ఞాపకం పెట్టుకోవలెను 1953-54 లో Special Officers ఉన్నారు ఉద్యోగస్తులాచర్య తీసుకునేందుకు అవకాశం ఉన్నది

SRI PILLALAMARRI VENKATESWARLU —ఇన్ని సంవత్సరాలు అయినా ఆ ఉద్యోగస్థులమీద ప్రెసిడెంట్లమీద ఎందుకు చర్య తీసుకోలేదు

THE HON SRI A B NAGESWARA RAO — చర్య తీసుకొంటున్నారు Procedure ఉంది దాని ప్రకారం చర్య తీసుకొంటున్నారు కొంచెం ఆలస్యం అగుతుంది

Mr SPEAKER — The audit is not made in 1952 It is made in 1954 or 1955 and notice has got to be issued and the parties have to give explanations Then the enquiry begins It has got a long procedure to be followed

SRI S BRAHMAYYA — 1952-53 లో పశ్చిమగోదావరి బోర్డు ప్రెసిడెంటుమీద ఫిర్యాదులు వచ్చినవి అవి ఏమిటో చెప్పగలరా?

THE HON SRI A B NAGESWARA RAO — ప్రస్తుతం జిల్లా బోర్డు పేర్లుమాత్రము ఉన్నవిగాని వ్యక్తులపేర్లు నావద్ద లేవు వేరే ప్రశ్న వేస్తే చెప్పగలను

SRI S BRAHMAYYA — ఒక జిల్లా బోర్డుకు ఒక ప్రెసిడెంటే ఉంటాడు కనుక పేరు చెప్పవచ్చును నేను పశ్చిమ గోదావరి గురించి అడిగినాను గాని 11 జిల్లాలగురించికాదు మీరు వినలేదు

(No answer)

[15th October 1956

Transport facilities for poultry keepers in the Kolleru area

377

* 552 Q SRI M NAGI REDDI —Will the Hon the Minister for Agriculture be pleased to state

(a) whether the Government are aware of the fact that the poultry keepers in the Kolleru area are put to much loss for want of transport facilities for the eggs produced by them,

(b) if so, the steps taken by the Government for providing trans port facilities needed by them ?

THE HON SRI K OBULA REDDI —

(a) Yes, Sir The Government are aware that poultry keepers in the Kolleru area are put to some loss for want of transport facilities for the eggs produced by them

(b) Though the villages in the area are not connected directly by roads and are water logged throughout the year except from March to July there are transfort facilities like boats and rafts Railway trans port facilities are also available from Kaikalur and Fluru, nearby towns Hence no special arrangements are made by Government

ఔనండి గుడ్ల రవాణాసౌకర్యము లేనందున కొల్లేరుప్రాంతములో కోళ్ల పెంపకము కొంత నష్టమునకు గురి అగుచున్నది అని ప్రభుత్వానికి తెలుసును ఆ ప్రాంతములో గ్రామాలకు నేరుగా రోడ్ల సౌకర్యములు అందుబాటులో లేక March, July మాసాలలో తప్ప మిగిలిన కాలములో పడవలు బల్లకట్లు మొదలైన రవాణా సౌకర్యములు ఉన్నవి ఏలూరు, కైకలూరు పట్టణాలనుంచి రైలు రవాణా సౌకర్యములు ఉన్నవి ప్రభుత్వము ప్రత్యేక యేర్పాటులు ఏమీ చెయ్యలేదు

SRI M NAGI REDDI — రైల్వే సౌకర్యములు ఉన్నవి గాని కలకత్తా బొంబాయిలకు కొన్ని బుట్టలు మాత్రము book చేసుకుంటారు అంతకు మించి ఇవ్వరు గ్రుడ్లు మురిగిపోతున్నవి కనుక ఇంకాఎక్కువ stock పంపేటట్లు ఏర్పాట్లు చెయ్యమని కేంద్ర రైల్వేవారిని మన ప్రభుత్వం అడుగుతుందా ?

THE HON SRI K OBULA REDDI — అటువంటిది ఏదైనా ఉంటే ప్రభుత్వం రైల్వేవారికి వ్రాస్తుంది

Sanskrit College at Tirupati

378

* 696 Q SRI P GOPALU REDDI —Will the Hon the Chief Minister be pleased to state

15th October 1956]

(a) whether it is a fact that the strength in the Sanskrit College at Tirupati under Tirumalai Tirupati Devasthanam has fallen so low as that in some classes there are no pupils at all and

(b) what is the action taken by the Government to remedy the situation?

THE HON Dr B GOPALA REDDI —

(a) The Sanskrit College at Tirupati is under the administrative control of the Tirumalai Tirupati Devasthanam

In some classes of the College there is a decrease this year over the strength of 1955 56 and in some classes there is also an increase In total there is a decrease of 5 students in Sanskrit sections during 1956 57 and a decrease of 7 students in other Oriental language sections A comparitive statement *is placed on the table of the House

(b) The College is under the administrative control of the Tirumalai Tirupati Board Whatever be the steps that should be taken to improve the strength it should be done by the Tirumalai Tirupati Devasthanam However the fall in strength is not so alaraming as to warrant taking special steps

SRI VAVILALA GOPALAKRISHNAYYA —ఈ administration గవర్నమెంటు క్రిందనే ఉన్నది ఒక కమిటీని వేసి మనము తెలుసుకునేదానికి అవకాశంఉంది Decrease కు కారణము ఏమిటి గవర్నమెంటు దానికి తీసుకునే ఆలోచన ఉన్నదా?

THE HON Dr B GOPALA REDDI — గవర్నమెంటుకు hand over చెయ్యతలచుకున్నది Oriental Research Institute Strength ఇంకా ఎక్కువ రాలేదు అన్నది ప్రత్యేక సమస్య దేవస్థానం చేసేది ఏమీలేదు వారికి తగిన employment opportunities కలుగచేస్తే ఇంకా ఎక్కువమంది వస్తారు

SRI S BRAHMAYYA — సంస్కృత కళాశాలలలో ఉచిత విద్యా సౌకర్యములతోపాటు ఉచిత భోజనసౌకర్యములు కలుగచెయ్యడము ఉద్యోగాల విషయములో తగిన హామీలు ఇస్తే ఎక్కువమంది వస్తారు ప్రభుత్వం ఈ విషయం ఆలోచిస్తుందా?

THE HON Dr B GOPALA REDDI — బహుశః ఇక్కడ sanskrit students కు ఉచితముగా భోజనము వేస్తున్నారనుకుంటాను గాని ఉద్యోగాలలో సౌకర్యములు కలుగచెయ్యడము పెద్దవిషయము Public Service Commission వారితో మాట్లాడుకొనవచ్చును

* vide appendix VI at page 59 infra

SRI PILLALAMARRI VENKATESWARLU —ఇప్పుడు Sanskrit College లో చదివే వారికి ఉద్యోగాలు గారంటీ వుంటే కాని

Mr SPEAKER —ఎవరికేమి గారంటీ వుందండి

SRI PILLALAMARRI VENKATESWARLU —దీనిలో చదవడానికి కొంత incentive కల్పించడానికి వాండ్లు చదువుకొన్న తర్వాత ఉద్యోగము గారంటీ వుంటుంది భుక్తికి లోటువుండదనే ధైర్యము వాండ్లకు కల్గినపుడు వాండ్లు దీనిలో చదవటానికి ఎక్కువ మంది రావడానికి వీలు వుంటుంది కనుక ఆ రకమైన గ్యారంటీ కల్పించడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

THE HON Dr B GOPALA REDDI —గారంటీ ఇప్పుడు ఎవరికీ లేదు Engineers కు లేదు Doctors కు లేదు మరెవరికీ లేదు Classical learning చదువుకుంటే బాగుంటుంది అనే ఉద్దేశంతో పెట్టబడింది ఇంకా Colleges లో High Schools లో అనేకమైన Pandits, Teachers కావలసి యున్నది Religous Endowments Department లో కొంచెం preferencial qualification క్రింద యివ్వడము వీలుంటుందో ఏమోనని కూడ పరిశీలన జరుగుతున్నది అంతేకాని గారంటీ యివ్వడానికి వీలు వుండదేమోనని అనుకుంటాను

Coir Industrial Society at Baruva

379

* 699 Q SRI P GUNNAYYA —Will the Hon the Minister for Planning and Industries be pleased to state

(a) when was the Coir Industrial Society at Baruva in Srikakulam District established,

(b) the number of men and women that are getting training in that Society,

(c) the amount of stipend that is given to them

(d) the amount spent for the purchase of machinery and other instruments for that society,

(e) what are the various articles that are produced in that Society and the income derived on account of them, and

(f) what is the total expenditure that has been incurred so far by the Government on that Society ?

THE HON SRI K VENKATA RAO —

(a) There is no Coir Industrial Society at Baruva in the Srikakulam District But there is Coir Industrial School at Baruva It was established in the year 1949

15th October 1956]

(b) Nine men and six women Fresh batch of students are not yet admitted for the year 1956 57 as the question of enhancing the stipends and reducing the number of trainees is still under consideration of Government

(c) Rs 12/ per mensem

(d) Rs 5000/-

(e) all varieties of coir products such as coir yarn, rope, Brush mats Loom mats, Coir brooms, carpet mats etc are produced The amount realised by the sale of coir products during the last two years i e 1954-1955 Rs 500/ 1955 56 Rs 1 150/-

(f) The total expenditure incurred in running the school till 31 3-1956 is Rs 55 668/2

ఏ బారువలో Coir Industrial Sociey అనేది లేనేలేదు కాని ఆ వూరిలో Coir Industrial School ఒకటి వుంది అది 1949 లో స్థాపింప బడింది

బి తొమ్మండుగురు మొగవారు ఆరుగురు ఆడవారు క్రొత్త 1956_57 సంవత్సరానికి క్రొత్త Batch of Students ను ఇంకా చేర్చుకోలేదు దీనికి కారణ మేమిటంటే అక్కడ training అయ్యేవారికి హెచ్చు వేతనాలు యివ్వాలనే దృష్టితోటి యీ ఆలస్యము జరిగింది

స నెలకు 12 రూపాయలు

డి 5 వేల రూపాయలు

ఇ కొబ్బరి పీచుతో తయారయ్యేవి—త్రాళ్లు Brush mats, మిగతా చాపలు వగైరాలు ఇక్కడ తయారౌతున్నాయి ఇంతవరకూ ఇక్కడ తయారైన వస్తువుల అమ్మకమువల్ల 1954—55 లో 5 వందల రూపాయలు 55—56 లో రు 1150 లు వచ్చాయి

ఎఫ్ ఇంతవరకూ యీ School కు 31—3—56 వరకు అయిన ఖర్చు 55668—2—0

SRI VAVILALA GOPALAKRISHNAYYA —ఈ stipends Govt యిస్తుందా ? లేక ఎవరిస్తున్నారు ? గవర్నమెంటు యిస్తూవుండేటట్లయితే ఇతర students కు stipends 20 - 25 రూపాయలచొప్పున యిస్తున్నారు వీండ్లకు నెలకు 12 రూపాయలు ఏవిధంగా సరిపోతుంది ? దీనిని raise చేసే విషయం ఆలోచిస్తారా ?

THE HON SRI K VENKATA RAO —అసలుగవర్నమెంటుఇచ్చేదే ఇది ఇదివరకు 12 రూపాలుయిస్తే పనిజరిగింది ఇపుడు దానిని ఎక్కువచేస్తామనే ఉద్దేశముచేతే యీ ఏడాది పిల్లలనుకూడా చేర్చుకోలేదుఅని ఇదివరకే మనవిచేశాను

Electricity to Vaduguru Village

380

* 789 Q SRI S NARAYANAPPA —Will the Hon the Minister for Electricity and Social Welfare be pleased to state

(a) whether any representation has been received by the Government from the Public of Vaduguru village in Gooty taluk for extension of Electricity to their village

(b) if so what is the action taken by the Government,

(c) whether any estimate has been prepared,

(d) what is the cost of the said work, and

(e) when will the work be taken up for execution ?

THE HON Dr B GOPALA REDDI —

(a) No

(b) does not arise

(c), (d) and (e) The Hon ble member presumably refers to Peddavaduguru village A roposal for extension of electricity supply to Peddavaduguru village has however, been sanctioned by the Chief Engineer (Elect icity) at a cost of Rs 92,400/ The scheme can be executed during 1957 58 subject to the availability of funds,

Soil Conservation Research Scheme

381

* 588 Q SRI M NAGI REDDI —Will the Hon the Minister for Agriculture be pleased to state

(a) whether the Government have sanctioned a soil conservation Research Scheme,

(b) the expenditure that will be incurred to implement that Scheme and

(c) the share of expenditure thereof that will be borne by the Central Government ?

THE HON SRI K OBULA REDDI —

(a) No, Sir

(b) Does not arise

(c) Does not arise

High Schools run by private Managements

* 869 Q SRI A VENKATRAMA RAJU —Will the Hon the Chief Minister be pleased to state

15th October 1956]

(a) the number of High Schools that were closed District - war

(b) the number of High Schools reopened after receiving promises from the managements to make good the promised deposits,

(c) whether all such schools were reopened in time, and

(d) if reopened in time, whether there is any shortage of teachers and students in those schools ?

THE HON Dr B GOPALA REDDI —

(a) The Special Officers of Guntur and Srikakulam District Boards have stated that one High School in Guntur District and 6 High Schools in Srikakulam District were closed during 1956 57

(b) All the 6 High Schools in Srikakulam District were reopened by the Special Officer Srikakulam District Board after receiving promises from the School Committees that they would make good the promised deposits

(c) All the 6 High Schools in Srikakulam District were reopened in time

(d) There was neither shortage of teachers nor of students in the 6 High Schools in Srikakulam District that were reopened

SRI VAVILALA GOPALAKRISHNAYYA —గుంటూరులో ఒక School close చేశామని చెప్పారు Middle School కు కావలసిన equipment building అంతావుంది High School కు promise చేసినదానిని వారు complete చేయలేకపోయినారు నిజమే. అందులో Middle School ను retain చేసే విషయము ఏమైనా ఆలోచిస్తారా ? గారపాడు village అది

